


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జూలై 23, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## త్వరలో ట్యాంక్‌బండ్‌పై దాశరథి విగ్రహం

**12 వేల గ్రామ పంచాయతీల్లో దాశరథి రచనలు పెడతాం: మంత్రి జూపల్లి**

**కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారం ప్రదానం**

గన్‌పార్క్ (హైదరాబాద్): తెలంగాణ కీర్తికి ప్రతీక అయిన దాశరథి కృష్ణమాచార్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించేందుకు త్వరలో కార్యాచరణ ప్రారంభించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. మంగళవారం రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వ ర్యంలో దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారాన్ని ప్రదానం చేశారు. జూపల్లి మాట్లాడతూ.. అణచివేతకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తి దాశరథి అని, ఆయన తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. 1944లో కవి సమ్మేళనం పెడితే నిజాం నిప్పు పెట్టించారని, అయినా బెదరకుండా అక్కడే సమ్మేళనం నిర్వహిచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా జిగ్రామ పంచాయితీల్లో

(మిగతా 2వ పేజీలో)

# మద్దతు కూడగడతాం

**బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా పార్టీలను కోరతాం: డిప్యూటీ సీఎం భట్టి**

**అసెంబ్లీలో ఇచ్చిన మద్దతు పార్లమెంట్‌లో కూడా ఇస్తారన్న నమ్మకం ఉంది**

**బీసీ రిజర్వేషన్లు సహేతుకమని భావించే అన్ని పార్టీలనూ కలుస్తాం**

**రాహుల్ ఆలోచనను కేంద్రం ఆమోదించాల్సిన పరిస్థితి వచ్చింది**

**దేశంలో ఎక్కడ, ఎప్పుడు కులగణన జరిగినా తెలంగాణనే మోడల్‌గా ఉండబోతోంది.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి**

**దళితులన్నా... బీసీలన్నా చులకన భావం ఉన్నట్టుంది**

**లీగల్ నోటీసులకు భట్టి భయపడడు...**

**నేను మాట్లాడిన దానికి కట్టుబడి ఉన్నా..**



హైదరాబాద్: తెలంగాణలోని వెనుక బడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు పార్లమెంట్ ఆమోదం కోసం ప్రయత్నిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సహేతుకమని భావించే ప్రతీ రాజకీయ పార్టీని కలుస్తామన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా సహకరించాలని అన్ని పార్టీలను కోరతామని, అందరి మద్దతూ కూడగడతామని చెప్పారు. మంగళవారం ఆయన సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఢిల్లీ వెళ్లి జాతీయ స్థాయి పార్టీలను కలిసి మద్దతు కోరతామని చెప్పారు. శతాబ్దాల నుంచి అన్యాయం జరుగుతున్న వర్గాలకు న్యాయం చేసే దిశలో తాము మంచి సంకల్పంతో తీసుకున్న నిర్ణయానికి అందరూ సహకరిస్తారనే ప్రగాఢ నమ్మకం ఉందని చెప్పారు. ఈ బిల్లును అసెంబ్లీలో పెట్టి చర్చించినప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ కూడా మద్దతిచ్చాయని, ఇప్పుడు పార్లమెంట్‌లో కూడా ఆ పార్టీలు మద్దతివ్వాలని కోరారు. ఈ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ సమాచారం కోరినా ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

**అన్నీ వివరిస్తాం**

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ల పెంపు విషయంలో అనుసరించిన శాస్త్రీయ పద్ధతులను దేశంలోని పార్లమెంట్ సభ్యులకు వివరిస్తామని భట్టి చెప్పారు. కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇతర పార్టీల ఎంపీలకు కూడా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అన్ని విషయాలను తెలియజేస్తామన్నారు. గతంలో జరిగిన సర్వేల అనుభవాలు, తాము నిర్వహించిన పైలట్ సర్వే, సర్వే ప్రశ్నావళి రూపకల్పన, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశాలు, ఎన్యూమరేషన్ ప్రక్రియ, డేటా ఎంట్రీతోపాటు ఈ సర్వేను స్వతంత్ర నిపుణల కమిటీతో అధ్యయనం చేయించిన తీరును అందరికీ అర్థమయ్యేలా వివరిస్తామన్నారు. మొత్తం 88 కోట్ల పేపర్లలో నిక్షిప్తమైన కులగణన సమాచారాన్ని సరళీకృతం చేసిన అనంతరం అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించామని చెప్పారు. నిపుణల కమిటీ ఇచ్చిన నివేదికను కూడా అసెంబ్లీలో, కేబినెట్‌లో పెట్టి ఆమోదించిన తర్వాత ప్రజల ముందుకు తెస్తామని వెల్లడించారు.

**ఆయన అడ్డుకునేలా మాట్లాడతారు..**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుకు దళితులన్నా, బీసీలన్నా చిన్నచూపు ఉన్నట్టుందని భట్టి వ్యాఖ్యానించారు. అందుకే ఆయా వర్గాలకు మేలు చేసే ప్రయత్నాలు ఎప్పుడు జరిగినా ఆయన అడ్డుకునే విధంగా మాట్లాడతారన్నారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన వ్యవహారంలో ఆయన పాత్ర ఏంటో అందరికీ తెలుసన్నారు. బీసీలకు రిజర్వేషన్లు

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్‌కు పేరు రావొద్దనే ‘కిట్లు’ బంద్

**కేసీఆర్ కిట్ల నిలిపివేతతో మహిళలకు ఇబ్బందులు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**రేపు సిరిసిల్లలో 5 వేల మందికి కిట్లు పంచుతామని వెల్లడి**

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంచి పేరు రావద్దనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ‘కేసీఆర్ కిట్ల’పంపిణీని నిలిపివేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో రాష్ట్రంలో మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గడంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా ‘గిఫ్ట్ ఏ స్మైల్’పేరిట ఈ నెల 24న సిరిసిల్లలో 5 వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లు అందజేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం హైదరాబాద్‌కు చెందిన పలువురు తల్లీ బిడ్డలకు కేసీఆర్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కేసీఆర్ కిట్ల పంపిణీని 20 నెలలుగా నిలిపివేయడంతో మహిళలు బాధ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్చి ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను కేసీఆర్ పెరిగేలా చేశారని తెలిపారు. 2014కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని జనాలు భయపడేవారని, సీఎంగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని చెప్పారు.

**ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మోసం**

ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో కాంగ్రెస్ మోసపూరిత వైఖరి అవలంబిస్తోందని బీఆర్ఎస్ నేతలు

(మిగతా 2వ పేజీలో)

# రెండో రోజూ అదే రగడ

**పార్లమెంట్‌లో కొనసాగిన విపక్షాల ఆందోళన**

**ఓటర్ల జాబితా సవరణ, ఆపరేషన్ సిందూర్‌పై వెంటనే చర్చించాలని పట్టు**

**చర్చకు తాము సిద్ధమని, సభకు సహకరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి**

**పలుమార్లు వాయిదా పడిన ఉభయ సభలు**




న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలు వరుసగా రెండో రోజు మంగళవారం సైతం అట్టుడికాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఆపరేషన్ సిందూర్ సహా పలు కీలక అంశాలపై విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలపై వెంటనే చర్చ ప్రారంభించాలని డిమాండ్ చేశాయి. ఆపరేషన్ సిందూర్ సహా అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్రం పదేపదే ప్రకటించినా విపక్షాలు వెనక్కి తగ్గలేదు. ఆయా అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తేల్చిచెప్పాయి. మంగళవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు విపక్ష ‘ఇండియా’ కూటమి నేతలు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, డీఎంకే, నేషనల్ కాన్ఫరెన్స్ తదితర పార్టీల ఎంపీలు హాజరయ్యారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణతోపాటు పహల్గాం ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రక్రియలో అమెరికా జోక్యం, నియోజకవర్గాల పునర్విభజన, దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మహిళలపై పెరుగుతున్న దౌర్జన్యాలు, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన, మణిపూర్ హింసాకాండ తదితర అంశాలపై చర్చించారు. ప్రధాని మోదీ సభకు హాజరై, వీటిపై సమాధానం ఇచ్చేలా ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. విపక్షాల భేటీలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీలు గౌరవ్ గొగోయ్, మాణిక్కం ఠాగూర్, రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ వాయిదా తీర్మానాలు ఇచ్చారు. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. బిహార్ ఓటర్ల జాబితా సవరణతోపాటు

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రపతికి గడువుపై మీరేమంటారు?

కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు



## ‘భారత్-పాక్ మధ్యవర్తిత్వంలో ట్రంప్ కీలకం’

::: వైట్ హౌస్ వంతపాట..

# పథకాల అమల్లో కలెక్టర్లే కీలకం

**పథకాల ఫలాలు పేదలకు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**సంక్షేమ హాస్టళ్లలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి**

**వారంలో ఒకరోజు అధికారులంతా హాస్టళ్లలో బస చేయాలి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రుల ఆదేశం**

**సమీక్షలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం, కొండా, అడ్లూరి**



హైదరాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు ప్రధానపాత్ర పోషించాలని మంత్రులు చెప్పారు. ఆయా సంక్షేమ పథకాల ఫలాలు పేదలకు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వన మహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, వాటిని అర్హులకు చేరేలా కలెక్టర్లు, అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. దానికనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.

**హాస్టళ్లలో నాణ్యమైన భోజనం**

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. హాస్టళ్ల నిర్వహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒకరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేసేలా చూడాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దన్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి

(మిగతా 2వ పేజీలో)

# రెండో రోజూ అదే రగడ

ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాయి. నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించాయి. సభలో స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు చేపట్టారు. వ్యవసాయానికి సంబంధించిన కీలకమైన అంశాలు ఉన్నందు వీటిపై చర్చకు సహకరించాలని వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రతిపక్షాలను కోరారు. అయినప్పటికీ విపక్ష ఎంపీలు వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించడంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. సభ పునఃప్రారంభమైన తర్వాత విపక్షాల ఆందోళన కొనసాగింది. స్పీకర్ స్థానంలో ఉన్న బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ స్పందిస్తూ... విపక్షాలు లేవనెత్తే అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ సైతం మాట్లాడారు. సభకు సహకరించాలని విపక్ష సభ్యులను కోరారు. అయినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో సభ తిరిగి 2 గంటల వరకు వాయిదా పడింది. సభ మళ్లీ ప్రారంభమైన తర్వాత కూడా విపక్ష సభ్యులు ఆందోళన విరమించలేదు. వారి వైఖరిని స్పీకర్ తప్పుపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ వెల్‌లోకి దూసుకురావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చ జరగకుండా సభా సమయాన్ని వృథా చేస్తున్నారని మండిడ్డారు. విపక్షాలు నిరసన కొనసాగించడంతో సభ బుధవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి కొనసాగింది. వాయిదా తీర్మానం నోటీసులను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించడం పట్ల విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. సభ తొలుత 12 గంటలకు వరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్




రాజీనామా చేయడంతో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఎగువ సభ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

### ఓటర్ల హక్కులు కాలరాస్తున్నారు

పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడిన తర్వాత విపక్ష ఎంపీలు పార్లమెంట్ మకరద్వారం మెట్లపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.

# త్వరలో ట్యాంక్‌బండ్‌పై దాశరథి విగ్రహం

**12 వేల గ్రామ పంచాయతీల్లో దాశరథి రచనలు పెడతాం: మంత్రి జూపల్లి**

**కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారం ప్రదానం**



గన్‌పౌండ్రీ (హైదరాబాద్): తెలంగాణ కీర్తికి ప్రతీక అయిన దాశరథి కృష్ణమాచార్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించేందుకు త్వరలో కార్యా చరణ ప్రారంభించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణా రావు వెల్లడించారు. మంగళవారం రవీంద్ర భారతి లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వ ర్యంలో దాశరథి కృష్ణమాచార్య శతజయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి పురస్కారాన్ని ప్రదానం చేశారు. జూపల్లి మాట్లాడతూ.. అణచి వేతకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తి దాశరథి అని, ఆయన తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. 1944లో కవి సమ్మేళనం పెడితే నిజాం నిప్పు పెట్టించారని, అయినా బెదరకుండా అక్కడే సమ్మేళనం నిర్వహిచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా జిగ్రామ పంచాయితీల్లో దాశరథి రచనలు అందుబాటులో ఉంచుతామని ప్రకటించారు. తెలంగాణ సాహితీమూర్తుల రచనలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచేందుకు, యువతలో క్రీడలపట్ల ఆసక్తి కలిగించేందుకు నిధులను కేటాయిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం, సంస్కృతికి దాశరథి ఐకాన్ అని, ఆయన ప్రభావంతో ఎందరో కవులు సామాజిక స్పృహతో రచనలు చేశారని చెప్పారు. పురస్కార గ్రహీత దేవేందర్ మాట్లాడుతూ... దాశరథి అంటేనే ఒక ధిక్కారమని, నిరంకుశత్వంపై పోరాడారని గుర్తుచేశారు. అయన పేరిట నెలకొల్పిన అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. 'మూడు దశబ్దాలుగా కవితలు రాస్తున్నాను. సకల సమస్యలపై ప్రశ్నించడంపైనే నా కలం సాగుతుంది. నా కవితలన్నీ గ్రామీణ భాషలోనే ఉన్నాయి. తెలంగాణ మహనీయుల చరిత్ర పాఠ్యపుస్తకాల్లో ఉంది.. కానీ తెలంగాణ యాసలో పాఠ్యపుస్తకాలు లేవు'అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి అందెశ్రీ, ప్రజాకవి జయరాజు, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, దాశరథి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మిగ్-21.. 'రష్యన్' యుద్ధ విమానానికి వీడ్కోలు!

**యుద్ధాల్లో ఇండియాను గెలిపించింది.. 'ఎగిరే శవపేటిక'గా అపకీర్తి.. 'రష్యన్' యుద్ధ విమానానికి వీడ్కోలు.. వైమానిక దళానికి ఆరు దశాబ్దాల సేవలు**

మిగ్-21 యుద్ధ విమానాలు.. ఇవి రష్యన్ ఫైటర్ జెట్స్. ఒకప్పుడు యుద్ధాల్లో భారత్ విజయానికి బాటలు పరిచిన మిగ్స్.. పిట్టల్లా నేల కూలి, ఎందరో పైలట్ల ప్రాణాలు తీసి 'ఎగిరే శవపేటికలు' గానూ అపకీర్తి మూటగట్టుకున్నాయి. 60 ఏళ్లపాటు మనల్ని కంటికి రెప్పలా కాపాడిన మిగ్-21 విమానాలు ఇక భారత నేలను ముద్దాడి ఈ మట్టిపైనే శాశ్వత విశ్రాంతి తీసుకోబోతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరు కల్లా మిగ్-21 యుద్ధ విమానాలను విడతలవారీగా సేవల నుంచి తప్పించాలని, దేశీయంగా అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్ మార్క్-1ఎ'ను వాటి స్థానంలో మోహరించాలని భారత వైమానిక దళం (ఐఏఎఫ్) భావిస్తోంది. భారత్ వద్ద ప్రస్తుతం 36 మిగ్-21లు ఉన్నాయి. వీటిలో చివరి వేరియంట్ అయిన 'బైసన్'ను ఇప్పుడు సేవల నుంచి తొలగించనున్నారు. మనకు మిగ్-21 సేవలు 1963లో తొలిసారి ప్రయోగాత్మకంగా మొదలయ్యాయి. అప్పటినుంచి రష్యన్ సుఖోయ్ ఎస్యు-30 ఎంకేఐ యుద్ధ విమానాలు భారత్ చేతికి అందే వరకు కొన్ని దశాబ్దాల పాటు భారత వైమానిక దళానికి మిగ్-21 వెన్నెముకగా నిలిచింది. ఇంకా చెప్పాలంటే ఇటు రక్షణ పరంగానూ, అటు ప్రత్యర్థులపై దాడుల పరంగానూ మన వైమానిక దళానికి గగనతలంలో స్పష్టమైన ఆధిపత్యం కట్టబెట్టింది ఈ యుద్ధ విమానమే.

### సోవియట్ కాలంలో తయారీ!

సోవియట్ యూనియన్ హయాంలో మికోయాన్-గురెవిచ్ డిజైన్ బ్యూరో అభివృద్ధి చేసిన మిగ్-21 ఫైటర్ జెట్ తొలిసారిగా రెక్కలు విప్పుకుని 70 ఏళ్ల క్రితం 1955లో ఆకాశంలో రివ్వున ఎగిరింది. శక్తిమంతమైన 'తుమన్ స్కై ఆర్-25' టర్బోజెట్ ఇంజిన్ సాయంతో ఈ విమానం ధ్వని వేగానికి రెండు రెట్ల పైబడిన వేగం అందుకుంటుంది. ఒకప్పుడు మన దేశంలో 900 దాకా మిగ్-21 ఫైటర్ జెట్స్ ఉండేవి. వాటిలో 660 విమానాలను నాటి ఒప్పందం మేరకు ఇండియాలోనే హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తయారుచేశారు. 1965, 1971 సంవత్సరాల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన యుద్ధాల్లో, 1999లో కార్గిల్ యుద్ధంలో మిగ్-21 తనదైన ముద్ర వేసింది. 2019లో బాలాకోట్ (పాక్)లోని ఉగ్రవాదుల శిబిరాలపై జరిపిన దాడుల్లోనూ కీలక పాత్ర పోషించింది. మిగ్-21లో మూడో తరానికి చెందిన 'మిగ్-21 బిస్'ను 1976లో మన వైమానిక దళంలోకి తీసుకున్నారు. ఇక రాడార్, ఏవియానిక్స్, ఆయుధ వ్యవస్థల పరంగా మరింత అధునాతనమైన 'మిగ్-21 బైసన్' వేరియంట్ వీటిలో చివరిది.

### మిగ్-21 బైసన్.. అరివీర 'డాగ్ ఫైటర్'!

నరాలు తెగే ఉత్కంఠ పుట్టించేలా రెండు యుద్ధ విమానాలు గగనతలంలో ఊహకందని విన్యాసాలతో అతి సమీపంగా ఒకదానికొకటి భీకరంగా తలపడుతూ రెండో దానిపై పైచేయి సాధించడానికి ప్రయత్నిస్తే అది... 'డాగ్ ఫైట్'! క్షిపణుల వంటి ఆధునిక ఆయుధాలు లేని



తొలినాళ్లలో యుద్ధ విమానాలకు మెషీన్ గన్స్ ఉండేవి. శత్రు యుద్ధ విమానాన్ని కూల్చడం కోసం కాల్పులు జరపడానికి రెండో విమానం మొదటి దానికి బాగా దగ్గరగా వెళ్లాల్సి వచ్చేది. ఇలా రెండు విమానాలూ మెరుపు వేగంతో పైకీ, కిందికీ కదులుతూ, హఠాత్తుగా మలుపులు తీసుకుంటూ, ఒకదానికి మరొకటి చిక్కకుండా గిరికీలు కొడుతూ హోరాహోరీగా 'డాగ్ ఫైట్'లో పాల్గొనేవి. మిగ్-21 బైసన్ గొప్ప 'డాగ్ ఫైటర్. గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే ఆర్-73 క్షిపణులను దానికి అమర్చారు. ఆరితేరిన సుశిక్షిత పైలట్ దొరకాలే గానీ.. ప్రత్యర్థిపై మిగ్-21 బైసన్ వీరోచితంగా విరుచుకుపడుతుందనడంలో కించిత్ అతిశయోక్తి లేదు! 2004లో 'కోప్ ఇండియా' పేరిట భారత్, అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించాయి. అతి సమీప యుద్ధ విన్యాసాల సందర్భంగా అమెరికన్ ఎఫ్-15 ఫైటర్ జెట్స్ కంటే మిగ్-21 బైసన్ విమానాలు మెరుగ్గా రాణించి ఉత్తమ ప్రదర్శన కనబరిచాయి.

### కూలిన మిగ్స్ 400... 200 మంది పైలట్ల మృతి!

చారిత్రకంగా భారత వైమానిక దళానికి ఎన్ని సేవలందించినా, ఎన్ని విజయాలు సాధించిపెట్టినా, దేశ భౌగోళిక ప్రాంతాన్ని ఎంత గొప్పగా పరిరక్షించినా మిగ్-21లకు 'ఎగిరే శవపేటికలు'గా, 'వితంతువుల సృష్టికర్త' (%ఔఱంశీష మీుఎవతీ%)గా చెడ్డ పేరు మాత్రం తప్పలేదు. మన దేశంలో గత 60 ఏళ్లలో మిగ్-21 యుద్ధ విమానాలు కూలిపోయిన సంఘటనలు 400 దాకా ఉన్నాయి. 200 మందికి పైగా ఐఏఎఫ్ పైలట్లు, 60 మందికి పైగా పౌరులు ఆయా దుర్ఘటనల్లో మరణించారు. ఉద్దేశిత కాలం కంటే సుదీర్ఘ కాలంపాటు ఈ యుద్ధ విమానాలను సర్వీసులో ఉంచడంతో ఇటు భారీగా ప్రాణనష్టం సంభవించగా అటు జెట్స్ నిర్వహణ ఖర్చు పెరిగిపోయింది.



# 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి అభినందనీయం

**::: 'ఎక్స్'వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి హర్షం**

హైదరాబాద్: మహిళల ఉచిత ప్రయాణ పథకం 18 నెలల కాలంలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి ని చేరుకోవటం సంతోషంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా జారీ చేసిన జీరో టికెట్ల సంఖ్య బుధవారంతో 200 కోట్లకు చేరు కుంటున్న నేపథ్యంలో అన్ని డిపోల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లలో ప్రజాప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళా ప్రయాణికుల అనుభవాలను వెల్లడించటంతో పాటు పలు రంగాల మహిళా ప్రయాణికులకు బహుమతులు అందించి సత్కరించనున్నారు. ఈ మేరకు సీఎం 'ఎక్స్'వేదికగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహిళలకు 6,700 కోట్లు ఆదా: ఉచిత ప్రయాణ పథకంలో 200 కోట్ల జీరో టికెట్లు జారీ అయ్యాయని, వాటి ద్వారా మహిళలు 6,700 కోట్లు ఆదా చేసుకున్నారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రీయింబర్స్ చేస్తోందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పథకాల అమల్లో కలెక్టర్లే కీలకం

ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారునికి ఎలాంటి భారం కలగకుండా చూడాలని ఆదేశించారు. భూభారతిలో నమోదైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్.శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితా రాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు పేరు రావొద్దనే 'కిట్లు' బంద్

విమర్శించారు. బీఆర్ఎస్ బీసీ నేతలతో మంగళవారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ నివాసంలో కేటీఆర్ భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్రం ఆమోదించదని తెలిసినా, ఆర్డినెన్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరతీసిందని నేతలు విమర్శించారు. కులగణనలో బీసీల సంఖ్య తక్కువగా చూపడం, బీసీ డిక్లరేషన్ అమలు చేయకపోవడం వెనుక కాంగ్రెస్ దురుద్దేశం ఉన్నట్లు కనిపిస్తోందని అనుమానాలు వ్యక్తంచేశారు. బీసీ రిజర్వేషన్లపై కోర్టులు, చట్టపరమైన అంశాలను సాకుగా చూపుతూ కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగణనను మరింత శాస్త్రీయంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో మాత్రం అత్యంత లోపభూయిష్టంగా నిర్వహించిందని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కాంగ్రెస్ మోసగిస్తోందని మండిపడ్డారు.

# మద్దతు కూడగడతాం

కల్పిస్తామని తాము చెప్పామని, చేశామని అన్న భట్టి.. తామే చెప్పాం కాబట్టి తామే చేసుకోవాలని రాంచందర్‌రావు వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. తామేమీ బీజేపీ అంతర్గత వ్యవహారాల గురించి అడగడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగే ప్రక్రియ గురించి అడుగుతున్నామని చెప్పారు. రాంచందర్‌రావు పంపిన లీగల్ నోటీసులు అందాయా అన్న ప్రశ్నకు భట్టి సీరియస్‌గా స్పందించారు. 'లీగల్ నోటీసులకు భట్టి భయపడడు. నేను ఏం మాట్లాడానో దానికి కట్టుబడి ఉన్నా. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీగా, వ్యక్తిగా ఏం చెప్పాలో తెలుసు' అని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ పార్టీకి చిత్తశుద్ధి లేకపోతే ఇంత ప్రక్రియ ఎందుకు చేస్తామని, ఈ అంశాన్ని ఇంత దూరం తీసుకొచ్చామంటేనే తమ చిత్తశుద్ధి ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలని భట్టి చెప్పారు.

### నాడు అవసరం లేదన్న వారే..

అసలు కులగణన అవసరమే లేదని పార్లమెంటులో చెప్పిన ప్రధాని నరేంద్రమోదీ.. తెలంగాణలో జరిగిన సర్వే అనంతరం దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో కులగణన చేయాలనే నిర్ణయానికి వచ్చారని భట్టి చెప్పారు. 'తెలంగాణలో జరిగిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన (సీప్యాక్స్) దేశంలోనే ఒక చారిత్రక సర్వేగా నిలిచిపోనుంది. సర్వే వద్దన్న మోదీ తెలంగాణ సర్వేతోనే ఒప్పుకునే స్థితికి తీసుకొచ్చాం. ఈ ప్రక్రియకు ఆద్యుడైన రాహుల్‌గాంధీ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం అనుసరించేలా చేశాం. ఇక దేశంలో ఎప్పుడు, ఎక్కడ, ఏ రాష్ట్రంలో సర్వే జరిగినా తెలంగాణను మోడల్‌గా తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా శాస్త్రీయంగా ఈ సర్వే చేశాం' అని భట్టి చెప్పారు.

# 'భారత్-పాక్ మధ్యవర్తిత్వంలో ట్రంప్ కీలకం': వైట్ హౌస్ వంతపాట..

వాషింగ్టన్: భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న అశాంతిని చల్లార్చడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పాత్ర పోషించారని యూఎస్ఏ అధికార కార్యాలయం వైట్‌హౌస్ పునరుద్ఘాటించింది. ట్రంప్ అధికార యంత్రాంగంలోని పలువురు అధికారులు కూడా ఇదే వాదన వినిపిస్తున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని అధ్యక్షుడు ట్రంప్ నిలిపివేశారని, అలాగే రష్యా- ఉక్రెయిన్ మధ్య సంధికి మధ్యవర్తిత్వం వహించారని వైట్‌హైస్ మరోమారు వాదనకు దిగింది. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాతో మాట్లాడుతూ అధ్యక్షుడు ట్రంప్.. గాజాలో శాంతి ఒప్పందంపై చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అతని ప్రయత్నాల కారణంగా పలువురు బందీలు విడుదలయ్యారని అన్నారు. ట్రంప్ ఆదేశాల దరిమిలా ఇరాన్‌లోని అణు సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర?్కన్నారు. 'మేము చాలా యుద్ధాలను ఆపాం. భారత్-పాకిస్తాన్‌లు అణ్వాయుధ దేశాలు. ఇవి పరస్పరం ఘర్షణపడుతున్నాయి. ఈ దేశాల మధ్య జరిగే యుద్ధాన్ని నిలువరించాం. ఇటీవల ఇరాన్‌లో మేము ఏమి చేసామో అందరూ చూశారు. ఆ దేశ అణ్వాయుధ సామర్థ్యాన్ని ధ్వంసం చేశాం. భారత్- పాక్ మధ్య జరిగే యుద్ధాన్ని వాణిజ్యం ద్వారా పరిష్కరించామని కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. అయితే భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ విషయంలో మూడవ పక్షం ప్రమేయం లేదని భారత్ స్పష్టం చేసింది.

# రాష్ట్రపతికి గడువుపై మీరేమంటారు?

**::: కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు**

న్యూఢిల్లీ: అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో రాష్ట్రపతికి కాల పరిమితి విధించడంపై సుప్రీంకోర్టు మంగళవారం కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 29వ తేదీలోగా సమాధానాలను అందజేయాలంటూ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఆదేశించింది. ఈ అంశంపై ఆగస్ట్‌లో విచారణ చేపడతామని వెల్లడించింది. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో రాష్ట్రపతి న్యాయస్థానాలు కాల పరిమితి విధించవచ్చా అంటూ మేలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో లేఖ రాయడం తెల్సిందే. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి అవి అందిన నాటి నుంచి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఏప్రిల్‌లో జారీ చేసిన ఉత్తర్వులు సంచలనం రేపడం తెల్సిందే.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులకు 20% సీట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేసిన జెక్కిడి శివ చరణ్‌రెడ్డి**



ఎల్బీనగర్, 22 జూలై :తెలంగాణ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగారానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు 20 శాతం సీట్లను కేటాయించాలనిరేవంత్ రెడ్డి కి జెక్కిడి శివ చరణ్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి చెప్పారు.



## నిజాం నిరంకుశత్వంపై గలమెత్తిన కవి దాశరథి

మిర్యాలగూడ, జూలై 22:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా తెలంగాణ ప్రాంత ప్రజల దోపిడీకి, అణిచివేతకు, పీడనకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వంపై కలమెత్తిన కవి దాశరథి కృష్ణమాచార్య 19 సంవత్సరాల వయసులోనే నిజాం ప్రభుత్వం ఇందూరు జైలులో వేస్తే పండ్లు తోముకునే బొగ్గుతో జైలు గోడలపై నిజాం ప్రభువును ధిక్కరిస్తూ ముసలి నక్కకు రాచరికం దక్కునే మా నిజాము రాజు తరతరాల బూజు అంటూ ధిక్కరించి తెలంగాణ ప్రాంత ప్రజలను చైతన్య పరిచిన కవి. నా గీతావళి ఎందాక ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంనకు అగ్గిపెట్టెదను అని నిజామును దిక్కరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ కలం ద్వారా గలం ద్వారా ధిక్కార స్వరాన్ని వినిపించిన కవి దాశరథి కృష్ణమాచార్య ఇంత ధిక్కార స్వరాన్ని వినిపిస్తూ కూడా సినీ కవిగా ముసి ముసి నవ్వులు నవ్వుతూ చలాకి నవ్వులు రువ్వుతూ అంటూ సినీ వినీల ఆకాశంలో వేగుచుక్కగా అద్భుత పాటలను రాసిన కవిగా కీర్తి పొందాడు. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతగా ఉన్న కృష్ణమాచార్యులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జలరాం, చంద్రకళ, రవికుమార్, రేణుక తదితరులు పాల్గొన్నారు




## స్థానిక పోరుపై బీజేపీ గురి

కల్వకుర్తి జూలై 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి నేత మాజీ జాతీయ బీసీ కమిషన్ నెంబర్ తల్లోజు ఆచారి కల్వకుర్తిలో పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యశాలకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తల్లోజు ఆచారి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మూడో స్థానానికి పడిపోయిందని కాంగ్రెస్ పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఎట్టి పరిస్థితుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లేయమని ప్రజలు తనకు ప్రత్యక్షంగా చెబుతున్నారని ఆచారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రాఘవేంద్ర గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ శ్యామ్, సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నరసింహ,నర్సిరెడ్డి,కిష్టారెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జిలు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరద నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**- అందోజు శంకరాచారి**

సంస్థాన్ నారాయణపూర్ జులై 22 :( వార్త మిర్రర్ )

నారాయణపురం మండల జనగామ గ్రామ పరిధిలో ఆరేగూడెం గ్రామంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మల్లేరు కుంట నిండడం వలన పట్టా భూములలోకి నీరు చేరి దాదాపు 30 ఎకరాలలో పత్తి పంట మునిగిపోయింది. మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని వర్షిత,విస్తరణ అధికారిని అనురాధ లతో కలిసి బిఆర్ఎస్ నాయకులు అందోజు శంకరా చారి స్తానిక రైతులతో కలిసి మునిగిన పత్తి పంటను పరిశీలించారు. భూమి దున్నకాలు,విత్తనాలు, అడుగు మందు లకు కలిపి ఎకరాకు పదివేలపైగా పెట్టుబడి పెట్టామని రైతులు వంగూరి శ్రీనివాసులు,ప్రభు, దామోదర్,వంగూరి మల్లేష్,శంకర్, నరసింహ,జోకు లింగస్వామి,వలని రమేష్ విలపించారు. అకాల వర్షంతో మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేసి సాయం అందేలా చూస్తామని హామీనిచ్చారుఈ రైతు భరోసా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్ గడ్డంపెంటయ్య,మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం,మండల యువనాయకులు గడ్డం నరేష్,ముత్యాలు,బచ్చనబోయిన యాదయ్య,వంగూరి మల్లేష్ సుక్క స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 13 న హైదరాబాద్ లో చేయూత పెన్షన్ దారుల మహాగర్జన.

**రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి.**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ**



ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్ ) జూలై 22 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలనిడిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జననునిర్వహిస్తు న్నామని ఎమ్మార్పీఎస్వ్యవస్థాపక అధ్యక్షులుమంద కృష్ణ మాదిగ అన్నారు. భువనగిరిపట్టణంలోని ఏ వి ఆర్ గార్డె లోవికలాంగుల,వృద్ధుల వితంతువుల,వికలాంగుల,చేయూత పెన్షన్ దారులజిల్లామహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగమాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ఉద్యమం మాదిగలకోసమే ఏర్పడినఅనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీపథకం,వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలోరిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచిసాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీమ్,జిల్లా అధ్యక్షులు ధరణికొట నర్సింహ్మా,ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్,కో ఇంచార్జీ పల్లెర్ల సుధాకర్,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ ,దళిత ఐక్య వేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య,వి ఎచ్ పీయస్ నాయకులు గిద్దె రాజేష్, సింగారం రమేష్, లోడి ధనుంజయ్య గౌడ్,సందేల శ్రీనివాస్ , బండారిశివశంకర్,రజిత, పద్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య అగ్నిధార మహా కవి దాశరథి

**కన్వీనర్ తెలంగాణ విద్యా వికాస వేదిక కస్తూరి ప్రభాకర్**

మిర్యాలగూడ , జూలై 22:-( వార్త మిర్రర్) ఓ నిజాము పిశాచమా కానరాడు నిన్ను పోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న దాశరథి కృష్ణమాచార్య నిజాం పీడనతోపాటు జాతీయో ద్యమం, దోపిడీ పీడనలు, మత కుల విద్వేషాలకి వ్యతిరేకంగా ఉద్యమ కవిగా తెలంగాణ సమాజానికి మార్గదర్శి మహాకవి దాశరథి అని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. దాశరథి 101 వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయంలో తెలంగాణ విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో గ్రంథపాలకులు, రీడర్స్ జేజేలు పలికారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నిజాము నిరంకుశత్వం, రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా తను ఒక కవిగా ఉద్యమకారుడిగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఎత్తిపడుతూ తన కలం ద్వారా ధిక్కారాన్ని ప్రకటించిన ప్రజాకవి దాశరథి అన్నారు. దాశరథి ఆనాడే బడిలో 1ఏళ్ళ పిల్లవాడు వందేమాతరం అంటూ దిక్కర స్వరం వినిపించినవాడు. ఆంధ్ర మహాసభ నుండి తెలంగాణ రచయితల సంఘ ఆవిర్భావం వరకు కవిత్వం కథలు వ్యాసాలు గజళ్ళు సినిమా గేయాలు ఎన్నో రాశారు. తను రాసిన అగ్నిధార రుద్రవీణ మహాంధోదయం పునర్నవం మహాబోధి తదితర రచనలతో పాటు తిమిరంతో సమరం అన్న పుస్తకానికి జాతీయ పురస్కారం లభించింది. కవిత్వం ఉదయించడానికి కవి హృదయంలో వేదన సంఘర్షణ ఆవేశం అనుభూతి గాఢంగా ఉండాలి అన్నాడన్నారు. నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజావాణి అంటూనే అన్నం పెట్టే రైతు దీనస్థితిని గూర్చి ఆక్రోషిస్తూ పంట పండించే రైతుకు బుక్తి లేనప్పుడు ఆ పంట పొలాన్ని తగలెయ్యడం మేలని అన్నారు. జాతీయవాది సామ్యవాది అయిన కవి రానున్నది ఏది నిజం అంటే అది ఒకటే సోషలిజం అని ఆశాభావం వ్యక్తం చేశారు. కలవారినే గాని కరుణించలేడా నిరుపేద మొరలేవి వినిపించుకోడాని దేవుడిపై వ్యంగ్యాస్త్రాన్ని



విసిరారన్నారు. జీవితంలో గెలుపోటములు సహజమన్నారు. ఇవ్వాలటి గెలుపు రేపు ఓటమి కావచ్చు ఇవాళటి ఓటమి రేపు గెలుపు కావచ్చు అదే రా ఈ జీవితం మరి ఎందుకు ఏడవటం అని అన్నార్తులు అనాధలు ఉండని సమాజం కోసం పరితపించాడన్నారు. రాజకీయాల స్వార్థాలను ఎండ కొడుతూ మనిషి మనిషిని విడగొట్టే రాజకీయాలు మరిచిపోండి, మనిషి మనిషి పడగొట్టే మతాన్ని వదిలేయండి మనిషిని మనిషిని కలిపే కవిత సౌధం వైపు రండి అంటూ మనుషులంతా ఒక్కటే లౌకికత్వాన్ని చాటి చెప్పాడు. గగనంలోని చుక్కలు తోటలోని పువ్వులు కలయించక కలిసుండు మునుజువేల కల్పించుటని దేశం ప్రాంతాల మధ్య యుద్ధాలను వద్దని ఆనాడే చాటి చెప్పాడు. భూగోళం పుట్టుక కోసం రాలిన సుర గోలాల గూర్చి కులమతాల సుడిగుండాలలో బలైపోయిన పవిత్రుల గురించి ఆవేదన చెందిన కవి అనివార్యంగా ఒక నూతన సమాజాన్ని కలగన్న దాశరధికి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో వి.శ్యామ్, సుందర్,రవి, సునీల్, వెంకటేష్, చంటి,మమత, నాగలక్ష్మి, పార్వతి, దివ్య, సుమలత, కవిత, అనిత,లైబ్రేరియన్ శ్యామ్ సుందర్,సుధాకర్ జోహార్లు అర్పించారు

## విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి

**దొంతగొని అమరేందర్**



సంస్థాన్ నారాయణపూర్ జులై 22 :( వార్త మిర్రర్ )

రేపు జరగబోయే విద్యార్థి సంఘాల బందును విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడి అరికట్టలను డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునియ్యడం జరిగింది. దీని మేరకు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తేవాలని అనేక ఏండ్లుగా విద్యార్థి యువజన సంఘాలు పోరాటాలు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వహిస్తున్నాయని పేర్కొన్నారు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లే విద్యారంగం కనుమరుగుపడు పోతుందని తెలిపారు పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల మౌలిక వసతులు కల్పించాలని నిధులు కేటాయించాలని కోరారు బెస్ట్ అమాయింట్మెంట్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులో విద్యార్థులు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల జీతాలు ఆగడం లేదు కానీ విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీమిక్స్ మాత్రం ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఆపుతున్నాయని నేను డిమాండ్ చేస్తా ఉన్నాం కావున తక్షణమే ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించి ఈ యొక్క ఫీజు రీయిమెంట్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని మేము డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో సెక్రటేరియట్ ముట్టడికైనా అసెంబ్లి ముట్టడి కైనా వెనకాడమని చెప్పి ఎస్ఎఫ్ఐ గా మేముడిమాండ్ చేస్తా ఉన్నాం..



## పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం

**::: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్**

కల్వకుర్తి జూలై 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం మార్చల గ్రామానికి చెందిన ఇమ్మడి ధనుష్ తండ్రి ఇమ్మడి నారాయణ 10 వ తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ చదువుల కొరకై ఉప్పల వెంకటేశ్ నీ సహాయం కోరగా మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ హైదరాబాదులోని తన నివాసంలో రూ”10,000 (పదివేల రూపాయలు) ఆర్థికసాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్చాలా గ్రామ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## యూరియా, రసాయన ఎరువురు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు



మిర్యాలగూడ జూలై 22:- (వార్త మిర్రర్) యూరియా తదితర రసాయన ఎరువులు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాములను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘం నిర్వాహకులు స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్ తప్పకుండా నమోదు చేయాలని రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని రైతులకు యూరియాను ఇవ్వాలని కోరారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని యూరియా సరిపోను ఉందని పియూరియా గురించి ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. ఆయన వెం మిర్యాలగూడ మండల వ్యవసాయ శాఖ పఅధికారి, ఇన్చార్జి ఎడిఎ డి.సైదానాయక్, మిర్యాలగూడ మండల తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.



## మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 22 ... మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ కమలనగర్ కాలనీ లో నవభారత్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు సోమవారం ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్ధాల భరత్, వంశీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నవభారత్ యూత్ కమిటీ సభ్యులు వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో మాదరి రమేష్, చిన్న, రాము, సాయి, స్వామి, అశోక్, లప్ప లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలం క్రిస్టియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 22 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో ఉన్న సిలోయము చర్చి లో ధర్మపురి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ ఎలగందుల శ్రీనివాస్ మరియు డాక్టర్ బిషప్ రెవరెండ్ ఏ డేవిడ్ అధ్యక్షతన బుగ్గారం మండలం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్నూతన కార్యవర్గం గా వీరిని నియమించడం జరిగింది. అధ్యక్షులుగా పాస్టర్ రెవరెండ్ గజ్జెల సమూయేలు, ఉపాధ్యక్షులుగా పాస్టర్ బెజ్జంకి ఆనందం, జనరల్ సెక్రెటరీగా పాస్టర్ జి. లాజర్, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ జంగిలి జోసఫ్, ట్రెజరర్ గా పాస్టరమ్మ రిబ్కాపాల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కుందూరు ఎలీషా, పాస్టర్ బాలే దేవయ్య, సలహాదారులుగా రెవరెండ్ డి శాంతి కుమార్, జి సత్యానందం ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అండ్ ధర్మపురి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ ఎలగందుల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పాస్టర్ దులూరి ప్రసాద్, తదితర పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



## రాయికల్ లో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 22 : ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య నూట ఒకటో జయంతి వేడుకలు రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురు లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలబాలికలు పద్య పఠన పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. దాశరథి కృష్ణమాచార్య జీవిత విశేషాలను ఆయన చేసిన రచనలను సాహిత్య రంగంలో ఆయన కృషిని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, ఉపన్యాసకులు కె.ప్రశాంత్, తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ , ఉపాధ్యాయులు జె.రాజేశం, పి.రాజశేఖర్, ఎ.పద్మ, జి.తరంగిణి, ఎ.రజిత, పి.రమేశ్ అర్షియాఫర్వీన్, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేదవాడికి ఆహార, ఆరోగ్యభద్రత: కె ఎల్ ఆర్

### ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డులు

### -బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం బీజేపీ కలిసిరావాలి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 22 ... తెలంగాణ కార్మికలోకానికి సైతం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తుక్కుగూడ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తుక్కుగూడ ఫ్యాబ్ సిటీ సహా మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో పనిచేసే లక్షలాది మంది కార్మికులకు ప్రమాద, ఆరోగ్యబీమాకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10లక్షల వరకు ఆరోగ్యభద్రత, పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం ఇస్తూ... ఆహారభద్రత కల్పిస్తున్నామని ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు మండలాల వారీగా అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న సూచించారు బీసీలకు 42శాతం, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్దత చేసిందని గుర్తు చేశారు బీసీ రిజర్వేషన్లు విషయంలో తెలంగాణ బీజేపీ నాయకత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి, దేశానికి మేలు చేసేలా కాంగ్రెస్ తో కలిసి రావాలని బిజెపి నాయకులను కోరారు



## ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను అందించిన కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి

### గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కేసీఆర్ కిట్ల పంపిణీ

### కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 ... కేసీఆర్ కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే రేవంత్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడం లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాత శిశు మరణాలు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కిట్లను ఇస్తానని ప్రకటించిన కేటీఆర్, గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా హైదరాబాద్ కు చెందిన తల్లి బిడ్డలకు తెలంగాణ భవన్లో కేసీఆర్ కిట్లను అందించారు. గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. అందుకే తన పుట్టిన రోజు సందర్భంగా 5 వేల మంది తల్లులకు సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు.2014 కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవఖానకు అని జనాలు భయపడేవారన్న కేటీఆర్, ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో సర్కార్ దవాఖానాకే పోవాలని జనాలంతా అనుకున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ కిట్లను గత 20 నెలల నుంచి రేవంత్ సర్కార్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. కేసీఆర్ మీద ఉన్న అంతులేని ద్వేషం, కోపమే ఇందుకు కారణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని స్థానికవాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ గారి దృష్టికి తీసుకురాగా తక్షణమే శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విధ్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్,



ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

### సైబరాబాద్ పోలీస్, ఎస్సీఎస్సీ ఆధ్వర్యంలో ఎంటీ సిబ్బందికి నాలుగు రోజుల ఆరోగ్య శిబిరం




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (%ూజూజ%), గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, మరియు ప్రిస్టైన్ ఐ విజన్ ఫౌండేషన్ సంయుక్తంగా మంగళవారం సైబరాబాద్ హెడ్‌క్వార్టర్ లో ఉచిత వైద్య ఆరోగ్య పరిశీలన శిబిరాన్ని ప్రారంభించారు. పోలీస్ సిబ్బందిలో ముందస్తు వైద్య పరీక్షల ద్వారా ఆరోగ్య పరిరక్షణను ప్రోత్సహించడమే ఈ శిబిరం ఉద్దేశం. ఈ నాలుగు రోజుల వైద్య శిబిరం జులై (22 నుంచి 25 2025 వరకు) ప్రత్యేకంగా సైబరాబాద్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన 685 మంది సిబ్బంది కోసం నిర్వహించనున్నారు. ఉదయం 7:00 గంటల నుంచి 9:00 గంటల మధ్య రక్త నమూనాలను సేకరణ జరుగుతుంది. ఆ తరువాత ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరంలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలలో ఎత్తు, బరువు, బిఎంఐ, బీపీ, రక్త పరీక్షలు – దయాబెటిస్, ఎఫ్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ టెస్ట్‌లు (T3, T4, TSH), HbA1c, సీరమ్ క్రియాటినిన్ – ఉన్నాయి. కంటికి సంబంధించిన పరీక్షలు, సీ ఏ డీ (Coronary Artery Disease) స్క్రీనింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వారికి మందులు సూచిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేస్తారు. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) డా. గజరావు భూపాల్, ఐపీఎస్., శిబిరాన్ని సందర్శించి, ఆర్గనైజర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ముఖ్యఅతిథులు %–% సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ శామీర్ , సి ఎస్ డబ్ల్యు ఏడీసీపీ హనుమంత రావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నావేద్ ఆలమ్ ఖాన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ గ్లోబల్ సీఈఓ %ఒ% ఎస్‌సీఎస్‌సీ హెల్త్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ డా. చిన్నబాబు, ఎస్‌సీఎస్‌సీ హెల్త్ మేనేజర్ ప్రవీణ్ ఉమ్మడి, ప్రిస్టిన్ ఐ విజన్ ఫౌండేషన్ చైర్మన్ డా. జగదీష్ రెడ్డి నేతృత్వంలోని బృందాలు పాల్గొన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ఎమ్ టీ ఓ – ప్రశాంత్ బాబు,ఎమ్ టీ ఓ– వీరలింగం, సైబరాబాద్ వైద్యులు డా. సుకుమార్, డా. సరిత, పాల్గొన్నారు.

# సంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు పల్లె నరసింహ కు సత్కారం

### మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సన్మాన సభ




దేవరకొండ జూలై 22 వార్త మిర్రర్ :మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమితులైన పల్లె నరసింహ్మా కు శ్రీరాములు అధ్యక్షతన ఆత్మీయ అభినందన సన్మాన సభ దేవరకొండ పట్టణంలో ఉన్న స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పల్లె నర్సింహా మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు మాది గా సమాజంలో అట్టడుగు స్థాయి నుంచి నేను ఈ స్థాయి కి రావడానికి సహకరించిన సిపిఐ కి గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు. అలాగే దేవరకొండ నియోజకవర్గ మాదిగ జేఏసీ సభ్యులు పార్టీలు, సంఘాలకు అతీతంగా ఇంత ఐక్యతతో, సమిష్టి కృషితో నిలబడడం చాలా సంతోషించదగ్గ విషయం అని కొనియాడారు. త్వరలో దేవరకొండ నియోజకవర్గం నుంచి తెలంగాణ ప్రభుత్వం సహకారంతో మరో సంస్కృత విప్లవం మొదలువ్వాబోతుంది అని తెలియచేసారు. అతిదులుగా అంకూరి నర్సింహా, ఎర్ర కృష్ణ జాంభవ్, పొట్ట మురళి, పొట్టేపాక మురళి కృష్ణ, జగదీశ్వర్, ఎర్ర యాదగిరి, కొమ్ము ఉదయ్, సైదులు, మహేష్, గోవర్ధన్,అదిరాల నగేష్,వస్కుల సత్యానారాయణ, భాస్కర్, గడ్డం శ్రీరాములు, రమేష్ అదిరాల, ఎదుళ్ల ఎల్లయ్య, పేట వెంకటయ్య, నల్ల నర్సింహా, రాజేందర్ రెడ్డి మేకల,రాజశేఖర్ కొమ్ము,అశోక్, ప్రశాంత్, బిక్షపతి, ఆంజనేయులు,వెంకటేష్, దర్శనం విష్ణు,పగిడిమర్రి యాదగిరి,సిగ శ్రీను,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 22 : రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బి.ఆర్.కె కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రముఖులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదలకు మేం ఆశ చూపించాం. ప్రతి అర్హునికి కార్డు మంజూరు చేసి సన్న బియ్యం ద్వారా వారి కడుపు నింపాలనదే మా లక్ష్యం అని చెప్పారు. గతంలో రేషన్ ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతిలో పోయేదని, ఇప్పుడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారులకే ఉపయోగపడేలా ప్రభుత్వం వ్యవస్థను మెరుగు పరుస్తోందన్నారు.తాను సభాముఖంగా హామీ ఇచ్చినట్లు,రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కల్పించేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులంతా బాధ్యతతో పనిచేయాలి అని సూచించారు. అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వడం కూడా ప్రభుత్వ కర్తవ్యం అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారు గత ప్రభుత్వ కాలంలో నిరాశ చెందారని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్రాన్ని రాష్ట్రానికి తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, పేదలకు న్యాయం చేయగలిగేది కూడా కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ఏది ఇవ్వకపోగా, పాత కార్డుల్లో పేర్లు కూడా జోడించలేకపోయింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం పేదల అవసరాలను గుర్తించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటం అభినందనీయం అన్నారు. దళితులు బీసీలకు సరైన విధంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరబాయి, పబ్బు రాజు గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ మురళి, అంతటి బాలరాజు, బొడిగె బాలకృష్ణ, మోగుదాల రమేష్ గౌడ్, చింతల సాయిలు, సందగళ్ళ సతీష్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

### వామపక్ష విద్యార్థిసంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

దేవరకొండ జూలై 22 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగా వెంకటేష్ లు మంగళవారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.డిమాండ్స్ ను విద్యారంగ సమస్యలను పరిష్కరించాలనిపెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని. గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని.మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని.విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని. ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని.నూతన జాతీయ విద్య విధానం( ఎన్ఈపీ 2020) తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని.పైన పేర్కొన్న డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను




దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జెల్లెల్ల ఇద్దిరాములు,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు పొట్ల రాకేష్, కొమ్ము భాను, నారిమల్ల స్టాలిన్,సాంబ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే

### చెల్లించాలి - రెండో దశ ఇండ్లను ఎంపిక చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 22 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పేదలకు సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని వెంటనే బిల్లులను చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రా గీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఎండి పాషా పాల్గొని మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోసే కాడ, బునియాది, గోడలు పూర్తి చేసే కాడ ఉన్న తొందర బిల్లులు చెల్లించే కాడ మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. నాలుగు స్లాబుల ప్రకారం రావలసిన బిల్లులు రాకపోవడంతో ప్రభుత్వం పై అపనమ్మకం ఏర్పడుతుందని అన్నారు. రెండో దశలో ఎంపిక చేయాల్సిన ఇండ్లను వెంటనే ఎంపిక చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున పైలట్ గ్రామాలుగా ఎంపిక చేసి వారికి అన్ని బిల్లులు చెల్లించి, వీరికి మాత్రం ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోతే లబ్ధిదారులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని




అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గం సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, పల్లె మధు కృష్ణ, బోదాస్ వెంకటేష్, జక్కిడి దేవేందర్ రెడ్డి, మీసాల శీను, ఎలమంచిలి సంజీవ, కొంతం సుశీల, రోడ్డ సోని, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వంగరి అనసూయ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించినుస్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘుపతి తల్లి వంగరి అనసూయ అనారోగ్యంతో మృతి చెందారు ఇట్టి విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ వంగరి రఘుపతి నివాసానికి వెళ్లి వంగరి అనసూయ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ఇటీవలే అనసూయ పెద్ద కుమారుడు వంగరి కనకయ్య చనిపోవడం నేడు తల్లి చనిపోవడం బాధాకరమని అన్నారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు వంగరి అనసూయ అంతిమయాత్రలో యాదాద్రి జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, భగీరథ ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రసాల వెంకటేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, వెంపాటి రాజేష్, ఢిల్లీ వెంకట్ గౌడ్, కాటమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, విదం సాయి కిషోర్, రిపోర్టర్ సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు



### సీనియర్ పాత్రికేయులు చిలువేరు వీరేశం ని పరామర్శించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయులు చిలువేరు వీరేశం తండ్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు నరసింహ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సీనియర్ రిపోర్టర్ వీరేశం నివాసానికి వెళ్లి పరామర్శించిన, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ నగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, కాటమయ్య దేవాలయ కమిటీ చైర్మన్ రాపర్తి కర్ణాకర్ గౌడ్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, వెంపాటి రాజేష్, రాచకొండ రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్, పరామర్శించారు



### రాచకొండ రాచప్ప సమితి వైస్ ప్రెసిడెంట్ కేశెట్టి దశరథను పరామర్శించినుస్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రాచకొండ రాచప్ప సమితి వైస్ ప్రెసిడెంట్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశెట్టి దశరథ తల్లి కేశెట్టి సరోజ మృతి చెందిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ సంస్థాన్ నారాయణపురంలో తన నివాసంలో కలిసి కేశెట్టి దశరథను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, కాటమయ్య గుడి చైర్మన్ రాపర్తి కరుణాకర్ గౌడ్, ఢిల్లీ వెంకట్ గౌడ్, వెంపాటి రాజేష్ తదితరులు కేశెట్టి దశరథను పరామర్శించారు

## దేశమంతా ఒకే ధరకు ఈ కారు!

బీఎండబ్ల్యూ ఇండియా తన ఎలక్ట్రిక్ సెడాన్ ఐ7 కారును దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే ఎక్స్-షోరూమ్ ధర(రూ.2.05 కోట్లు)కు అందిస్తున్నట్లు తెలిపింది. ఇందులో రిజిస్ట్రేషన్ ఫీజు, జీఎస్టీ, కాంపెన్సేషన్ సెస్(రాష్ట్రాల ఆదాయాల భర్తీ కోసం ఉద్దేశించినది) ఉంటాయి. కొత్త ధరల ప్రకారం, కస్టమర్లు బీఎండబ్ల్యూ ఐ7కు సంబంధించి రిజిస్ట్రేషన్ ఖర్చును చెల్లించాల్సిన అవసరం లేదు. కంపెనీయే చెల్లిస్తుంది. కస్టమర్లు బీమా, టీసీఎస్(మూలం వద్దే పన్ను వసూలు), స్థానిక సెస్‌లను మాత్రమే చెల్లించాలి. “రిజిస్ట్రేషన్ పన్నులు ప్రతి రాష్ట్రంలో వేర్వేరుగా ఉన్నాయి. రాష్ట్రంలో కూడా ఇది కాలానుగుణంగా మారుతూ ఉంటుంది. ఈ పరిస్థితి కొనుగోలుదారుల్లో అనిశ్చితిని సృష్టిస్తుంది. దీన్ని అధిగమించేందుకు దేశమంతా ఒకే ధరకు వాహనాన్ని అందిస్తున్నాము” అని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా అధ్యక్షుడు విక్రమ్ పావా తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్రలో లేదా మరే ఇతర రాష్ట్రంలో కస్టమర్ ఉన్నా, రిజిస్ట్రేషన్ పన్నులో ఉన్న తేడాతో సంబంధం లేకుండా అందరికీ ఒకే ధరకు వాహనం లభిస్తుందన్నారు. కస్టమర్ కేంద్రీకృత సేవలపై మరింత దృష్టి సారించడంతో పాటు ఎలక్ట్రిక్ మొబిలిటీ వినియోగాన్ని ప్రోత్సహించడం తమ ముఖ్య ఉద్దేశమని పావా పేర్కొన్నారు.

## ల్యాండ్ రోవర్ మసారా ఎడిషన్: 12 మందికి మాత్రమే..

జాగ్వార్ ల్యాండ్ రోవర్ భారతదేశం కోసం ప్రత్యేకంగా తయారు చేసిన లిమిటెడ్ ఎడిషన్ మోడల్ ‘రేంజ్ రోవర్ ఎస్‌వీ మసారా’ను లాంచ్ చేసింది. దీని ధర రూ. 4.99 కోట్లు (ఎక్స్ షోరూమ్). ఇది కేవలం 12 యూనిట్లకు మాత్రమే పరిమితమై ఉంటుంది. అంటే దీనిని 12 మంది మాత్రమే కొనుగోలు చేయగలరు. రేంజ్ రోవర్ ఎస్‌వీ మసారా.. చూడటానికి కొంత భిన్నంగా ఉంటుంది. మసారా అనే పదం సంస్కృతం నుంచి వచ్చింది. ఇది భారతీయ సంస్కృతితో దాని లోతైన సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. బానెట్, టెయిల్‌గేట్‌పై రేంజ్ రోవర్ అక్షరాలు కనిపిస్తాయి. 23 ఇంచెస్ ఆబ్లివియన్ 1077 డైమండ్ టర్న్డ్ వీల్స్‌పై గ్లోస్ డార్క్ గ్రే కాంట్రాస్ట్ బ్లాక్ కాలిపర్స్ మొదలైనవి ఇందులో చూడవచ్చు. క్యాబిన్ అద్భుతమైన డ్యూయల్ టోన్ థీమ్ కలిగి ఉంది. ఇందులో పూర్తిగా వాలుగా ఉండే సీట్లు, పవర్డ్ క్లబ్ టేబుల్, డిప్లాయబుల్ కప్‌హోల్డర్లు, ఎస్‌వీ ఎచెడ్ గ్లాస్‌వేర్‌తో కూడిన రిఫ్రిజిరేటెడ్ కంపార్ట్‌మెంట్ ఉన్నాయి. వీటితో పాటు 13.1 ఇంచెస్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 12.3 ఇంచెస్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, ఫోర్ జోన్ క్లైమేట్ కంట్రోల్, ప్రీమియం మెరిడియన్ సౌండ్ సిస్టమ్, పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్




పవర్డ్ టెయిల్‌గేట్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. రేంజ్ రోవర్ ఎస్‌వీ మసారా ఎడిషన్ 4.4 లీటర్ వీ8 ట్విన్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ద్వారా 615 Bhp పవర్, 750 Nm టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 8 స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభిస్తుంది. ఇది నాలుగు చక్రాలకు శక్తిని అందిస్తుంది.

## జర్మన్ బ్రాండ్‌తో చేతులు కలిపిన నీరజ్ చోప్రా

ఒలింపిక్ గోల్డ్ మెడల్ విజేత ‘నీరజ్ చోప్రా’.. జర్మన్ ఆటోమోటివ్ దిగ్గజం ‘ఆడి ఇండియా’తో భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా వెల్లడించింది. దీనికి సంబంధించిన ట్వీట్ కూడా నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని జేఎస్‌డబ్ల్యు స్పోర్ట్స్ కూడా ధ్రువీకరించింది. “నీరజ్ చోప్రా శ్రేష్ఠతకు మాత్రమే కాదు, దృఢ సంకల్పం, ముందుకు సాగడానికి చిహ్నం. చోప్రా దృష్టి, వేగం, అసమానమైన పనితీరు తమ బ్రాండ్‌తో సంపూర్ణంగా సరిపోతాయి” అని ఆడి ఇండియా అధిపతి బల్బీర్ సింగ్ ధిల్లాన్ అన్నారు. మార్కెట్లో అత్యధిక ప్రజాదరణ పొందిన ఆడి కంపెనీ.. 2025 మొదటి త్రైమాసికంలో అమ్మకాల్లో 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2024లో కంపెనీ భారతీయ విఫణిలో లక్ష కార్లను విక్రయించింది. ఎప్పటికప్పుడు సరికొత్త మోడల్స్ లాంచ్ చేస్తూ.. ప్రత్యర్థులకు సైతం గట్టి పోటీ ఇస్తున్న కంపెనీ ఇటీవల.. ఆర్ఎస్ క్యూ8 పర్ఫామెన్స్ కారును రూ. 2.49 కోట్ల (ఎక్స్ షోరూమ్) ధరతో లాంచ్ చేసింది.

